ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అఖిల భారత సేవల అధికారుల వైద్య ఖర్చులు – శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి – వైద్యం నిమిత్తం ఒమేగా ఆసుపత్రి వారు భరించిన రూ. 2,33,995/- ప్రతిపూర్తి - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి.ఇ) శాఖ

జి.ఓ. ఆర్. టి. సంఖ్య723. తేది: 27.03.2019.

ఈ క్రింది వాటిని చదవండి:-

1) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 189, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 19-12-2017.
2) జి.ఓ. ఎం. ఎస్.సంఖ్య 49, సాధారణ పరిపాలన (SC. E) శాఖ, తేది 20-03-2018.
3) శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారి నుండి అందిన లేఖ నెం. 1/2018 – పేషీ, తేది 10.09.2018.
4) ప్రభుత్వము వారి లేఖ నం.GAD01-PERS0IAS (MERE)/6/2018-SC-E, తేది:04.11.2018.
5) ఒమేగా ఆసుపత్రి, బంజారా హిల్స్, హైదరాబాద్ వారి నుండి వచ్చిన రూ.2,33,995/- విలువ కలిగిన మెడికల్ బిల్లులు తేది: 23.11.2018 మరియు 15.12.2018.
6) ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారి నుండి అందిన మెడికల్ బిల్లుల పరిశీలనా నివేదిక లేఖ నెం. APMR00007589/18/Dr.NTRVST/EHS/MR/2019, తేది:11.03.2018.

****

ఉత్తర్వు:

పై మూడవ నిర్దేశంలోని లేఖననుసరించి, ప్రభుత్వము వారు శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారికి " removal of Overian Tumour" సర్జరీ మరియు తదుపరి వైద్యము కొరకు వైద్య ఖర్చులను భరించుటకు, పై నాల్గవ నిర్దేశములో ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారకి లెటర్ అఫ్ క్రెడిట్ జారీచేయడమైనది. తదనుగుణంగా, వైద్యం చేసి అందులకు అయిన మొత్తం బిల్లు రూ. 2,33,995/- లను చెల్లించవలసినదిగా, పై ఐదవ నిర్దేశము లో ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారు కోరినారు. సదరూ బిల్లును పరిశీలించి, ఈ విషయంలో వైద్య ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం రెండు లక్షల రూపాయలు చెల్లించవచ్చని డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్, పై అరవ నిర్దేశము లో సిఫారసు చేసినది.

2. ఇందుమూలముగా ప్రభుత్వము, పై ఒకటవ నిర్దేశము లో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం శ్రీమతి. సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ (2010), సంచాలకులు, చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారికి 'Removal of Overian Tomour' సర్జరీ మరియు తదుపరి వైద్యము కొరకు 02.11.2018, 9.11.2018 నుండి 11.11.2018, 19.11.2018 నుండి 20.11.2018, 26.11.2018, 4-12-2018 నుండి 05.12.2018, వరకు వైద్యం నిమిత్తం ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారు భరించిన మొత్తం ఖర్చులకు అర్హత కలిగియున్నారు.

పేజి త్రిప్పి చూడుము

3. పై ఒకటవ నిర్దేశము లోని ప్రభుత్య ఉత్తరువుల ప్రకారం, శ్రీమతి.సి.నాగరాణి, ఐ.ఏ.ఎస్ వైద్యానికి అయిన ఖర్చు మొత్తం రూ. 2,33,995/-(అక్షరాల రెండు లక్షల ముప్పది మూడు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మంజూరు చేస్తూ, సదరు మొత్తాన్ని ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారికి చెల్లించాలని ఆదేశించడమైనది.

4. పై మూడవ పేరాలో మంజూరు చేసిన మొత్తాన్ని, సంబంధిత పద్దు క్రింద ఖర్చు వ్రాస్తూ, ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ వారికి చెల్లించ వలసినదిగా, సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ. చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ, మంగళగిరి వారిని కోరడమైనది. ఒమేగా ఆసుపత్రి, హైదరాబాద్ (హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ప్రైవేటు లిమిటెడ్) వారి బ్యాంకు ఖాతా వివరములు క్రింద తెలుపబడినవి.

ఖాతాదారుని పేరు : హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ప్రైవేటు లిమిటెడ్
బ్యాంకు పేరు మరియు శాఖ : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎస్.ఎం.ఇ.సోమాజిగూడ, హైదరాబాద్.
ఖాతా సంఖ్య : 62120664328.
IFSC కోడ్ : SBIN0020684

5. అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ మంజూరుకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరంలేదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరుమీద జారీచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

ఈ క్రింది వారికి:

ఒమేగా ఆసుపత్రి, ఎం.ఎల్. ఏ. కాలనీ మెయిన్ రోడ్, రోడ్ నెం.12, బంజారా హిల్స్, హైదరాబాద్- 500034.
సహాయ సంచాలకులు మరియు డి. డి. ఓ. చేనేత మరియు జౌళి పరిశ్రమల శాఖ,మంగళగిరి(నిజ ప్రతి ఐన మెడికల్ బిల్లులు జతపరచడమయినది.)

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమయినది//

విభాగాధికారి(సి.ఎస్)